# అపస్వరాలు

"దుర్గానాథ్"

స్వయంనిశ్చితాలయిన ఉన్నతాదర్శ, ఆశయాలను- ఎంతో పట్టుదలతో, కార్యనిర్వాహక దీక్షతో ఆచరిస్తున్నా- ఆచరించటానికి ప్రయత్నిస్తున్నా చివరికి ఒకోసారి మనిషి నిస్పృహతో నిండిన హతాశతో చతికిలబడవలసి వస్తుంది. జీవి- తన మానసిక, భౌతిక శక్తుల్ని స్వాధీనం చేసుకోలేక వాటి హస్తగతమయి పోవటమే దీనికి నిర్దిష్టమైన జవాబు అవును. వ్యక్తి వాతావరణం కూడా ఈ చతికిలబడి పోవటంలో బాగా పని చేస్తుంది.

ప్రపంచంలో ప్రతి వ్యక్తీ కూడా తన దృక్పథాన్నే కొలబద్ద చేసి ఎదుటి వారిని కూడా పరిశీలించి, తన గుణగణాల్లోనే వారిని కూడా ఊహించుకోవటం వల్ల కూడా ఈ విషయం సంభవమే. లోకానుభూతికి అనుగుణంగా దాసోహమనీ స్వయంనిర్ణీతాలయిన ఆశయాదర్శ శిఖరాల్నుంచి దిగజారడటం-అజ్ఞానం. అనేక వ్యక్తిత్వాల బహుముఖపార్శ్వాలకు నిశ్చితనిర్ణయాల్ని బలియివ్వబూనటం కేవలం- వెర్రితనం.

అమ్మాయిని చూసుకుందుకు వచ్చిన అబ్బాయిని, అబ్బాయి తరఫు పెద్ద మనుషుల్నీ చూసి అన్నపూర్ణమ్మగారు ఆదరా బాదరా వంట చెయ్యటం ప్రారంభించారు. బంగాళా దుంపలకూర, రవ్వపాటోళీ... ఒక్కొక్క వంటకాన్నే దింపుతున్న దన్నమాటేగాని సమయానికి నారాయణగారు ఊళ్ళో లేరే అన్న బాధ ఆవిడ మనస్సుని ఓ పక్కనుంచి పీకుతూనే వుంది.

"మీరు వచ్చినట్టుగానే ఆయనా ఊళ్లో లేకండా వెళ్లారు... ఆయనకి దావాల గుమాస్తా పేరు వుండనే వున్నది లెండి-" అంది నెయ్యి అభిఘరిస్తూ వచ్చిన పెద్ద మనుషులతో.

"అలాగా-! ఫర్వాలేదు లెండి- ఎవరికైనా వస్తూంటాయ్ తొందరపన్లు-" పెద్దలు తలలు పంకించి అన్నం కలపటం ప్రారంభించారు. చేతులు నేతులతో నింపి ఆవిడ అడిగింది అబ్బాయికేసి చూస్తూ-

"అబ్బాయి- ఏం చదువుతున్నాడండి?"

మాట వినీ వినటంలోనే అబ్బాయి క్రాఫు జుట్టులో సమ్మిళితమయిన పొడుగు వెంట్రుకల కుచ్చుని ఎడమ చేతితో పైకి తీసి సకల శాస్త్ర పారంగతుడైన పండితుని మాదిరి సవరించుకున్నా డొకసారి తీవిని వెళ్లగక్కుతూ. అన్నపూర్ణమ్మగారి కళ్లు ఆశ్చర్యంతో పెద్దవై చూస్తున్నాయి. గది తలుపు సందుల్లోంచి ఓరగా చూస్తున్న కళ్లు ఒక్కసారిగా మాయమయాయ్.

పక్కనున్న పెద్దమనిషి గొంతు సవరించుకుంటూ పకలించి- "నయూపేట వెళ్లి మామయ్యగారితో సంప్రతించే వచ్చాం- అమ్మాయీ!" అన్నాడు.

నయూపేట మామయ్యంటే అన్నపూర్ణమ్మగారికి ఎక్కడలేని గురి, భక్తీని. ఆయన ఏమన్నారో అన్న ఆత్రుత బాగా పనిచేస్తోంది.

"మామయ్య ఏమన్నారండి?" కూర మారు వడ్డిస్తూ అడిగింది.

"ఆయన- 'అంతా వారిష్టమే అన్నా'రమ్మా- కొంచెం దూరపువారైనా మీ చిన్నతనం నుంచీ పెంచి ప్రేమగా పెద్దచేశారని విని, ముందుగా మేమక్కడికి వెళ్లాం. మీ బాధ్యతే మీవారికి లేదన్నట్టు మాట్లాడే రేమిటండి-!"

తామంటే గొప్ప శ్రద్ధతో కలుగచేసుకుని బాధ్యతను వహించే మేనమామ ఇలా అన్నాడంటే అందులో ఆలోచన్ల కందని ఊహ ఏదో యిమిడివుండి తీరుతుంది. సంబంధంలో ఏదో లోప ముందన్నమాటే. అడిగిన విషయం వెనక్కు వెయ్యటం అన్నపూర్ణమ్మగారికి అనుమానంగానే వుంది.

"ఆయనతో ఏం చదువుకున్నాడని చెప్పారూ?"

తన ప్రశ్ననే అన్యోక్తిగా మళ్ళా వారి ముందుంచింది. పెద్దమనుషుల కేక తప్పనిసరైంది. రెండో పెద్దమనిషి బరువుగా సమాధానమిచ్చాడు.

"మావాడా!.. వాడికి తెలుగు పూర్తయిందండీ-"

అంటే ఏమిటో ఆవిడకు అర్థం కాలేదు. నుంచున్నంత సేపూ ఆలోచిస్తూనే వుంది. అమ్మాయికేమైనా తెలిసిందేమోనని ఓసారి గదిలోకి వెళ్ళి అడిగింది.

"నే నెక్కడా విన్లేదు- ఏ చదువుకైనా పూర్తవట మనేది వుందా అసలు!" అంది అమ్మాయి.

వంటింట్లోంచి నారుగిన్నె తెస్తూ కూడా తనకున్న పరిజ్ఞానాన్నంతా వినియోగించి ఆలోచించింది. అయినా బోధపడలేదావిడకు.

"అబ్బాయి- ఇప్పుడేం చేస్తున్నాడండీ?" చివరకు తెగించి అడిగేసింది.

"హరికథలు చెప్తున్నాడండీ-" సగర్వంగా కాబోయే అత్తగారిమాటలో మాట కలిపేశాడు.

"తెలుగు పూర్తవట మంటే వాళ్ళ వుద్దేశ్యంలో అయిదో క్లాసు చదవటమేమో నే! ఆరో తరగతినించి ఇంగ్లీషు, హిందీనూ ప్రారంభం చేస్తారుటగా-" అంది అమ్మాయి అన్నం తింటూ. అమ్మ ఆకిట్లో ఒత్తుకుంది ఆశ్చర్యంగా. దృఢమైన నిశ్చయం ఆమె కళ్ళలో మసిలింది.

వాకిట్లో మడతమంచాల మీద తాంబూల చర్వణం కావిస్తున్న పెద్దమనుషులతో అన్నపూర్ణమ్మగారు విన్నవించింది.

"శాస్త్ర చదువుకుని ఏదో గౌరవమైన ఉద్యోగాన్ని చేసుకుంటున్న కుర్రవాడి కిద్దామనుకుంటున్నారు మావారు..." అని.

మూడు తలకాయలూ ఒక్కసారి విస్మయంతో పైకి లేచాయ్. ఎదురుగా కూచున్న 'ఫూల్లో పెద్దమనిషి' సంగతి గ్రహించాడు. "నీకేం తెల్సు అమ్మాయ్యా! నారాయణని రానియ్... ఆడదానివి! అలా తెగతెంపుగా మాట్లాడకూడదు-" అన్నాడు.

"నారాయణగారు ఇంకా నాలుగు మూడు రోజులు పోతేకాని రారండి-" ఆవిడకు సంపూర్ణమైన అయిష్టం ఏర్పడి పోయింది వారి మీద.

"పోనీలెండి - యిప్పుడు పోయిన దేముంది! వచ్చేదాకా ఉంటాం-" వచ్చిన పెద్దమనుష్యులన్నారు, 'ఫూల్లో పెద్దమనిషి' కేసి చూస్తూ.

"ఒప్పుకున్న హరికథలో?" వాయిదా నిలబెట్టుకుందుకు అబ్బాయి వుటంకరించాడు. అయినా ఆగిపోయేందుకే తుది నిశ్చయమయింది.

మరునాడు ఉదయాన్నే అబ్బాయి మొహం కడుక్కుంటూ 'ఆర్ నేగ సివా' వరసలో కంఠ్రోలు నిద్యం పాట తాళంతో సహా రాగయుక్తంగా పాడుతూంటే పొరపాటున అమ్మాయి చూసింది. అదే దృశ్యాన్ని అబ్బాయికూడా గ్రహించటం తటస్థించింది. అమ్మాయితో తనకు గాంధర్వ వివాహం జరిగిపోయినట్టు భుజా తెగ రేశా డోకసారి. తనకే తప్ప స్వయంవరానికి ఎంతమంది వచ్చినా, మరెవర్నీ యెన్నుకోదు అనే నిశ్చయానికి వచ్చేశాడు.

"అత్తగారూ - నేను బంగాళాదుంపల కూర వేపుడు, వంకాయ ఇగురు వద్దండి, కొబ్బరి పాటోళీ తప్ప యింకేమీ తిననండీ-ఒక్క మిరియపుచారు మాత్రం తీసుకుంటాను-" అల్లుడప్పుడే గువుపులు ప్రారంభించాడు. ఈ 'పట్టి' గొడ్డు గువుపులు చూస్తూంటే అన్నపూర్ణమ్మగారికి ఒళ్ళు మండుకొస్తూంది. ఉన్న రెండురోజుల్లోనే అబ్బాయి గుణాలన్నీ అవగతమైనాయ్. హరిదాసు పాటలు వింటూంటే ఇంట్లో వాళ్ళ ఒంటిమీద తేళ్ళూ, జెర్రులూ ప్రాకుతున్నట్టుగా వుంది. సాయంత్రానికి నారాయణగారొచ్చి ఆ శాస్త్ర మూటా కమ్మ కోటి కింబడి పనిచేసే వరసూ హరిదాసుగారి మూటా ఆ యింట్లోంచి కదల్నే లేదు. పెళ్ళానికి కూడైనా సవ్యంగా పెట్టటానికి సత్తా లేని ప్రతివాడూ 'పెళ్ళి'కి సిద్ధమే.

అనుకున్నదంతా సవ్యమైన మార్గంలో తీరకపోతే బహుముఖాల ప్రతీకారోద్దేశ్యాలకు దారి తీసి తీరుతుంది. ఆరోజు మొదలు పార్వతి సంబంధంకోసం ప్రయత్నించబోయే ప్రతివారి

దగ్గరకూ స్వంత ఖర్చులమీద ప్రయాణం చేసి- “ఆ పిల్ల నన్నే తప్ప యింకెవర్నీ చేసుకోనని ఏడుస్తుంటే తల్లి దండ్రులు బలవంతాన నీకు కట్టబెట్టు చూస్తున్నారు. నువ్వు దానితో ఏం సుఖాన్ని పొందుతావ్? మేమిద్దరం అంతర్య ప్రేమికులం-” అంటూ ప్రచారం చెయ్యటం ప్రారంభించాడు హరిదాసు. సత్యాంకంటె అసత్యమే తొందరైన ప్రచారాన్ని సంపాదించుకుంటుంది. ప్రజ లెక్కువగా అబద్ధానే నమ్మగలరు కాని సత్యాన్ని కాదు.

నారాయణగారు కొండంత ఆశ పెట్టుకున్న మాటపాతిక రూపాయల విజయనగరం ఉద్యోగస్థుడినికూడా మాయచేసి నమ్మించి పీటల మీద కొచ్చిన పెళ్ళిని కూలదోశాడు. అయిదారు సంబంధాలవరకూ చెడగొట్టి నారాయణగారికి తీరని నష్టాన్ని కలిగించాడు. ప్రపంచమంతటి కోత పుట్టుకొస్తున్నా ఎదిగి యింట్లో ప్రతి నిమిషంలోనూ పెద్ద ప్రశ్నార్థకంలాగా కంటికి కగుపించే పార్వతి మొహం చూసి విశ్వ ప్రయత్నాలు విరమించుకోవటానికి వీల్లేక పోయింది నారాయణగారికి. మూడో కంటివాడికి తెలియకుండా చిన్నదైనా ఏదో గౌరవమైన పని చేసుకుంటూ మర్యాదగా ఆరవై రాళ్లను తెచ్చుకుంటున్న కుర్రాడు వెంకట్రావును వెతికి నూటపాతిక రాకపోయినా ఆరవయికే యిష్టపడటం సొచ్చింది విధిలేక. చదువుకున్న వాడు ఇవాళ కాకపోతే రేపైనా తెచ్చుకో లేకపోతాడా అని ముడి పెట్టెయ్యటానికే నిశ్చయించాడు. అంతకంటె ఏం చేస్తాడు పాపం, పరిస్థితులు కలిసిరానప్పుడు? ఏదో కాస్త బాగా చదువుకుని 'టై' కట్టుకునే ఉద్యోగం చేసుకుంటున్న వాడి చేతిలో పెట్టి సాతురికట్ల 'న్యాయం' చెయ్యాలనే ఉన్న తాపత్రయంతో వున్నా-ఆయన వాంఛ చదువుకున్నవాడు దొరకటంవరకే చెర వేరింది పాపం.

అయినా మూడు ముళ్లూ పడేవరకూకూడా ఆయనకు మనస్సులో భయంగానే వుంది, ఏ నిమిషంలో హరిదాసు ప్రత్యక్షమౌతాడోనని.

* * *

కట్నాలు, కానుకలక్కోసం వెంకట్రావు నిలవేసి రొక్కాంచకపోవటం, అలకపాన్పు మీంచి అందరూ ఏదో అడగమని చెప్తున్నా, నట్టి తాంబూలంతోనే సంతృప్తిపడి లేచిరావటం వచ్చిన పెళ్ళివారందరకూ తలోవిధంగానూ అనిపించింది. చివరిసారిగా అడిగారు యెవరో-

“ఏమిః యెరగని వెర్రి పీనుగల్లే నోరుకట్టుకుని అలకపాన్పు మీంచి లేచి ఊగించుకుంటూ దిగుతావ్రా ఎవరైనా? తరవాత చదువుకి పెట్టుబడి అడక్కపోతే మానె- ఓ ర్యాలీ సైకిలైనా అడుగొద్దూ?-” అంటూ.

“నా చదువేదో అక్కడితోటే సంపూర్ణమయింది. అయినా ముష్టి అడుక్కున్నట్టు— వాళ్ల నడిగే దేమిటి?”

నవ్వుతూనే సమాధానమిచ్చాడు, మాటల్లోనే ఆదర్శాన్ని స్ఫురింపచేస్తూ.

“ఏదో వేసుకగనక-నువ్వు [illegible] అడుగుతావా, వాళ్లు రోజూ యిస్తారా? ఇది నువ్వు అడగాల్సిన సమయం - వాళ్లివ్వాల్సిన సమయమూను-”

చేతినున్న బంగారు గొలుసు, రిస్టువాచీ చూసుకుని తన అలకపానుపు దగ్గిరికి తెచ్చుకుంటూ అన్నాడు - ఒక సన్న కళేబరపు మనిషి ఆయాసపడుతూ గాభరాగా.

“ఏదో ఆశకి తీసుకో నాయనా - అందరూ అన్నివిధాల చెప్తున్నప్పుడు... మొన్న నా అల్లుడు...” అంటూ స్వీయగాథలు వెల్లడించేందుకు సిద్ధమయిందొక వృద్ధ నారీమణి.

తనకు ఏమాత్రం సంబంధంలేని విషయాల్ని కూడా తమ దృక్పథంతోనే కొల్చి యెదుటి వాళ్లకు అంటగట్టి లేనిబరువును మొయ్యటం ఎందుకు చేస్తారో అతని కర్థంగాక తికమక లవుతున్నాడు. తను వాంఛించకపోతే వాళ్ళకేం!

“ఆ మొహానికి యిలాంటి పిల్ల దొరకటమే అదృష్ట మనుకుంటున్నాడు......ఇంకా ఏమని అడుగుతాడు?”

పనికెలనుంచి తొంగిచూస్తూ [illegible] వచ్చిన పాతికసంబంధాల్ని తిరగ్గొట్టిన కన్నె పిల్ల కొత్తగా వస్తున్న యౌవనాన్ని గర్వంగా చూసుకుంటూ మెల్లిగా అంటోంది.

“ఊఁ...అదీ నిజమే...” బుగ్గలు నొక్కుకుంది- కళ్లు నులుముకుని అప్పుడే నిగ్గామార్తూ

నిద్దర్లోంచి మేల్కొన్న దానిలాగ- పెళ్లికూతురి వేలువిడిచిన పది తరాలనాటి మేనత్త.

పుట్టి పాతికేళ్ళయినా పలకమీద యింతవరకు 'ఓం' అన్నైనా రాసి యెరగకపోటంవల్ల తన కొడుక్కు ఈ పిల్ల దాటిందని ఆవిడకు బాగా తెలుసు.

నిజానికి వెంకట్రావు వాళ్ళనుకునేంతటి అంద విహీనుడూ కాడు, కళ్లు మిరుమిట్లు గొలిపేంతటి అందం కలవాడూ కాడు. ఏది ఎలాగైనా సామాన్యపు తీరుమాత్రం అతనికి లభ్యమైన మాట వాస్తవం. కాని ఆదర్శం పోయే త్రోవ కంట కావృతమవుతోంది. వెంకట్రావుని ఈ మాటలు ఖిన్నుణ్ణి చేసినయ్. తన ఆదర్శానికి అను గుణంగా ఏమీ అడిగి వారిని బాధించక పోవ టమే తనలో లేని లోపాల్ని ఎత్తిచూపటానికి కారణ భూతమయిందా—? ప్రపంచానికి 'ఉంగ రం వ్రేలి'తో మొట్టి కాయలు తినిపిస్తే కాని సరదాగా ఉండదు. ఆదర్శం అపజయం పొందు తుందేమో అని మనస్సు గిజగిజ లాడింది. ఆదర్శం వెనక్కు లాగుతున్నా దాని పీక నొక్కి విధిలేక అన్నాడు—

"వారికంత యివ్వాలని వేడుకగా వుంటే- వారికి తోచిందేదో యివ్వమనండి-సంతోషంతో స్వీకరిస్తాను- కాని నేనుమాత్రం..."

మళ్లా పగంలో ఆదర్శమే జయించింది.

"ఎంతటి మనస్సుగల చక్కటి కుర్రా డమ్మా- నూరేళ్లూ గౌరవంగా వర్ధిల్లునాయనా- అందమంటే యేముందర్రా! సత్యమైన ఒక్క- చిరునవ్వు కాదూ?—"

అంది, మానవ మనస్తత్వాలను బాగా కాచి వడబోసి జీర్ణించుకున్న వెన్నలాటి మనస్సుగల గల ఒకతల్లి.చరికిలకడ్డ వెంకట్రావులో ధైర్యంగా క్రొత్తరక్తం ప్రవహించట మారంభించింది.

* * *

పార్వతి గోముగా మారాం చేస్తోంది- వెంక ట్రావుకు తన తండ్రి యిచ్చిన వెండి చెంబుమీద తన పేరు వేయించుకుంటానని. వెంకట్రావు మంచంమీద అడ్డంగా పడుకుని తమాషాగా ఉడి కిస్తున్నాడు పార్వతిని.

"చెంబు అసలెవరికని యిచ్చారంటావ్-?"

"మీకనే..."

"మరి,నీ పే రెందుకు దానిమీద?" నవ్వుతూ అడిగాడు.

"సరదాగా వేయించుకుంటానండీ-"

"మనిద్దరిలో యెవరి పేరైతేనేం?- ఏదైనా ఇక్కడుండేదేగా?"

"ఊహూఁ- నా పేరు వేయించండి! ఏవండీ..."

"ఏం, చెంబు అమ్మేసి తినేస్తానేమోనని భయమా!"

"ఛా! నే నలాగ అన్నానా...చెంబు మీదే- మీ యిష్టం వచ్చినట్లు చేసుకుంటారు-నా కెందుకు?"

చిక్క మొహంచేసి, బుంగమూతి పెట్టి కన్నీటి వానని కురిపించటానికి సిద్ధంగా వుంది. ఆమె వాలకం చూస్తే వెంకట్రావు నవ్వు ఆగటంలేదు. గదితలుపు దగ్గర చప్పుడయితే అటువైపు చూశాడు. ఎవరో బాగా అలంకరించుకున్న స్త్రీ నవ్వుకుంటూ మొహంకేసి చూసి వెళ్ళటం గమనించాడు. వెంకట్రావు భార్యలో అనుకోని సంచలనం కలిగింది.

"మీ దగ్గర ఉండగా ఆవిడ చూస్తే...ఆక్షే పించి ఉడికిస్తుంది బాబూ-" అంటూ బయటికి వెళ్లిపోబోయింది. పవిట చెంగుపట్టుకుని ఆపు చేశాడు.

"ఏం, ఎందుకని ఆక్షేపిస్తుంది?"

"నిన్న పొద్దున్న మీరు మంచంమీద పడు కుంటే నేను గోడ పక్కన తివాసీ వేసుకుని పడుకున్నానా- అప్పుడేంచేసిందో తెల్సా? స్నేహితులందర్నీ తీసుకొచ్చి కిటికీలోంచి చూపిం చిందట...నిన్న సాయంత్రం అందరూ ఉడి కించటమే."

"ఉడికించటానికి...ఏమన్నా రేమిటి?"

"...ఇప్పట్నుంచీ విడిచిపెట్టలేక పోతున్నా నట..."

ఏదో చెప్పబోయి కొంచెం ఆగి వింది. లోప లికి వెళ్ళి సావిత్రి పార్వతి ఎక్కడికి వెళ్లిందని అడుగుతోంది అన్నపూర్ణమ్మగారిని. కలవరంగా "నే వెళ్తాను బాబూ-" అంటూ గది అవతలకు పార్వతి పరుగెత్తింది.

వెంకట్రావు "అసలు కింత క్యూరియాసిటీ ఎందుకు" అని ఎంతో సేపు ఆలోచనలో గడిపాడు ఎప్పుడో నిద్రపట్టింది అతనికి తెలియకుండానే.

నిద్రనుండి ఏదో మెలకువ తెప్పించినట్టయింది. మెత్తటి పాముగాటి నులివెచ్చటి వేళ్లు అతని బుగ్గల్ని రాస్తున్నాయ్. కళ్లు తెరిచి చూశాడు.

"నిద్రేనా...?" పార్వతి నవ్వుతూ అడిగింది.

"లేలగొట్టేశావ్ గా-"

"మంచినీళ్లు తెమ్మంటారా?"

"కొద్దిగా తెచ్చిపెట్టు-" ఆమె నిదానంగా వెళ్ళింది.

"మీరు- ఆవిడకేసి చూసి నవ్వేరటగా..." గ్లాసు అందిస్తూ అంది.

"ఎవ రావిడ-?" అర్థంగాక అడిగాడు.

"అంతా తెలవనట్టు! ఏదీ: ఎరగరు పాపం!"

"ఎవరో చెప్పరాదూ చంపక-"

"నవ్వేరటగా, ఇంకా నన్నడుగుతారేం?"

"మళ్లీ అదేమాటా! ఇంతకూ చెప్పేదివుందా లేదా?" కొంచెం కోపంగానే అడిగాడు పరిస్థితులు అర్థంగాక.

"పైగా చెప్పేవన్నీ దొంగమాటలే - ఏదీ- ఎరగర్ర పాపం!- నేనేమో అడ్డురానన్నానుగా- నిజం చెప్తేనేం? మళ్లా ఒట్టుకూడా వేస్తారు!"

ఆమె అనేదంతా వెంకట్రావుకు ఏమీ అర్థంగావటం లేదు. అంతా అయోమయంగా వుంది. ఓ రోజున పార్వతి 'నాకు అప్పు లెవరైనా వుంటే చెప్పండి-' అని నవ్వుతూ అడిగి నప్పుడు చేతిలో చెయ్యివేసి - 'ఇంత వరకూ అట్లాంటి గుణం ఎరగను' - అని ప్రమాణం చేసి చెప్పిన మాట నిజమే. ఆమె అతని మాటల్ని విశ్వాస పూర్వకంగా నమ్మింది. మళ్లీ ఈ గాలి దుమారం ఏమిటో, ఇదెందుకు చెలరేగిందో అనే సందిగ్ధావస్థలో పడ్డాడు. ఆమె అనే ప్రతి మాటా అతన్లో ఉక్రోషాన్ని లేవదీస్తోంది. పెళ్లయిన కొత్త రోజుల్లోనే హృదయాల్లో అనుమానపుటగ్నుల్ని రగుల్చుకుంటే భవిష్యత్తు ఏవిధంగా పరిణమిస్తుందో అన్న దిగులుతో వూగి పోతున్నాడు.

"ఇంటి కప్పుకేసి చూస్తూ మీన మేషాలు లెక్కెస్తున్నారా, కన్నుంలో పట్టుబడిపోయామే అని?"

ఉక్రోషానికి మరో సమిధని చేర్చింది నవ్వుతూనె. అసలు విషయం మాత్రం వ్యక్తం చెయ్య లేదు. వెంకట్రావు ఎవరో కొత్త వ్యక్తిని చూసి నవ్వేడని పార్వతి కేమాత్రం 'జెలసీ' లేదు. ఆమె నవ్వుతూనే వుంది. ఆదర్శాన్ని ఎంత పట్టుదలతో ఆచరణలో పెడ్తున్నా చివరికి నిస్పృహేనా మిగిలేది? కుమిలి పోతున్నాడు.

తాగిన గ్లాసు చేతిలోనే వుంచుకుని ఖంగారు పడుతున్న వెంకట్రావుని చూస్తే ఆమెకి జాలేస్తోంది. దగ్గరగా వచ్చి కాలర్ సవరిస్తూ అడిగింది:

"అల్లా అన్నానని కోప మొచ్చిందా?" ఆలోచనలతో కాలిపోయే అతని మొహం చల్లబడింది. ఏ విషయానికైనా అభ్యుదయ పంథాలో 'నేను' అని రొమ్ము చరుచుకుని ముందుకు పురోగమించే వెంకట్రావు వ్యభిచారం పేరు వినేసరికి తిరోగమనానికి పురోగమిస్తాడు. వెంకట్రావుకూ వ్యభిచారానికీ మధ్య వెయ్యి యోజనాల వ్యత్యాసం.

"ఇందాక నేను- ఉడికిస్తుందని వెళ్లిపో లేదూ? ఆవిడ గదిలోకి చూసివచ్చాను - మీరు ఆవిడని చూసి నవ్వేర్టగా!"

"ప్చ్- "అన్నాడు మానాన్ని నిట్టూర్పులో కలిపి వదుల్తూ. "ఎక్కడికి వెళ్లిందని మాఅమ్మను అడుగుతుంటే నేవెళ్లిపోయాను మీదగ్గరున్నాంచి. అప్పు డావిడ చాటుగా కేకేసి 'ఏం ఆయన నన్ను చూసి నవ్వేడేవ్ - ఓ దబడతా నను కున్నాడేమో!' అంది. ఆ క్షణంలో నాకు ఉక్రోషం ఆగలేదు నుమండీ. నేను ఏమీ అనుకోను అని చెప్తున్నా అబద్ధ మెందుకు కాదా లని..."

"నమ్మేనా-?" అనుమానపుటంచుల్ని దూసు కొచ్చినాయా మాటలు. ఆమె మౌనంగా నేలని గీస్తూ నుంచుంది.

"పచ్చకామెర్లవాళ్ళకు - ప్రపంచమంతా పచ్చగానే కనుపిస్తుంది." తనే అన్నాడు మళ్లా:

"వెండి చెంబుమీద నీ పేరు చెక్కించు కుంటానని మారాం చేస్తున్నప్పుడు కదా- అప్పుడు తలుపు గొంటింది? అంతకు ముందునుంచీ నీ పేచీ చూసి నవ్వుతున్నానా?"

"........."

"ఆవిణ్ణిచూసి నవ్వవల్సిన అవసర మేమిటి నాకు—మాట్లాడవేం? తలుపు చప్పుడయితే

అటు చూశాను. అంతకు పూర్వమే మొహం మీదున్న నవ్వు ఎక్కడికి పోతుంది? అది చూసి తనను చూసి నవ్వే ననుకుందా!"

"పోనీ నవ్వే లే అనుకుందాం- నవ్వితే మాత్రం తనెలా అర్థం చేసుకోవాలీ ఇంత దూరం! మీరన్నట్టు రంగద్దాల కళ్లజోడు మహాత్మ్యం— నేను నమ్మలేదు సుమండీ- తనకున్న గుణాలే యెదరవాళ్లకూడా ఉన్నాయనుకోటం పొరపాటు కాదూ?"

"ఆమాటలన్నీ నువ్వు నిజమని నమ్మి నాతో అవ్యక్త విరోధాన్ని పెంచుకుంటే పశుప్ర- పారాయణుల లేతచాయలు అరకుండానే నవ్య సంసారంలో ఎంతటి అసంతృప్తి, ప్రతీకార వాంఛ గాలిదుమారాల్లాగ చెలరేగేవి? నిండు సంసారాల్ని నిలువునా కూలదోసే వ్యక్తులు."

గాఢంగా నిట్టూర్చి ముగించాడు. అతడి సర్వసృష్టి ప్రళయకాలం తర్వాత ప్రపంచం పొందే శాంతిని పొందింది. నవ్యంగా పోయే బాటసారికి మార్గంలో ఎన్ని ముళ్ళకంపలు! అయినా ప్రయాణం సాగిపోవలసిందే.

సాహిత్యలోకం

# గద్యరచనలు కావాలి

యస్. యస్. ఆర్.

వివిధ వర్గాలవారు సాహిత్యంమీద అభిప్రాయాలు వెలిబుచ్చుతూ వచ్చేరు. కాని నావర్గమునకు చెందినవారెవరు అందులో కనబడలేదు. కాని గేయాలను ఘాటుగా విమర్శించిన వారు నా వర్గానికి చెంది ఉంటారని నా అనుమానము. సాహిత్యమును విమర్శించగల సామర్థ్యము లేకపోయినా రచయితలవద్దనుండి నా తరగతి ఎటువంటి రచనలు కోరుతుందో తెలియచేయడం దీని ఉద్దేశ్యము.

అసలు భాష- వ్యక్తులు తమ తమ ఉద్దేశాలను వెలిబుచ్చుకొను ప్రయత్నములో ఉద్భవించిందంటారు. కాని భావాలను చప్పగా తెలియబర్చుకోవడము కాకుండా అది ఒక కళగా పరిణామం చెందింది. సాహిత్యానికి స్పష్టత ప్రధాన సుగుణమని నమ్ముతాను. ఆ దృష్టితో నేటి సాహిత్య వీధినంతా ఆక్రమించే ఈ గేయ భావ వివిధ కవిత్వములలో ఆ సుగుణం ఉన్నట్టు కనబడదు (కొన్నింటిలో తప్పించి). విమర్శకులు చాలమంది ఛందస్సు, అన్య భాషలయందలి పదములను ఉపయోగించడం, భావాలగురించి విమర్శించేరు. ప్రాస్తి పాత పద్ధతులలోనే వ్రాయాలికాని నూతన ఛందస్సుల సృష్టించరాదు అనే అభిప్రాయాన్ని సమర్థించుట కష్టం. సమర్థులు క్రొత్త పద్ధతులలో రచించడంలో ఆక్షేపణ ఉండదు, కాని పనికట్టుకొని క్రొత్త పేరున సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం హాస్యాస్పదంగా వుంటుంది. కవులకు ఆంధ్రదేశంలో కరువులేదు, ఇక చిత్తంవచ్చినట్టు తలోకరు వివిధ రకాలు వ్రాసిన చదువరులు విసుగు వెలిబుచ్చడంలో ఆశ్చర్యం లేదు. తేలికగా తేల్చాలంటే ద్విపద, తేట గీతులు చాలునేమో. నాలుగు గణాల్ని ఒకటిగాను రెండుగాను త్రుంపుదామని ప్రయత్నం కవ్వడివట్టు పాడిగించుదామని లేదు. క్రొత్త రచనలకు ఒక నామధేయం కల్పిస్తే నెలకు ఎన్నివాదలు వస్తున్నాయో గుర్తుంటుంది. ఇప్పుడు వచ్చే అభ్యుదయ భావకవిత్వాలలో భావం మెండు. రచన అయాక ఏదో ఒకభావం ఉండకమానదు. ప్రత్యేకంగా భావస్ఫూర్తిలేక భావాలకోసం వెదికే వారు ఎంతమంది ఉంటారు! మాయ భావాలు మనిషి అయినతరువాత లోటా! రచన అద్దంలా రచయిత భావాలు స్పష్టంగా కన్పరచాలి. రచయిత, సూర్యకాంతిని కటకము విడదీసి వివిధవర్ణాలలో చూపినట్టు, సామాన్యులకు